# ఎమ్మెల్యే వేగుళ్ల సుడిగాలి పర్యటన





### కోరుమిల్లిలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

- **ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక పూజలు**
- **రూ.3 కోట్ల 26 లక్షలు మంజూరు**

గోదావరి తీరన ఉన్నటువంటి కపిలేశ్వరపురం మండలం, కోరుమిల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి మరియు శ్రీ లక్ష్మీ నర సింహస్వామి వార్ల ఆలయాలకు శంఖుస్థాపన చేయటం తన పూర్వజన్మ సుకృతమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు గారు అన్నారు. బుధవారం కోరుమిల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి మరియు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్ల ఆలయాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్బంగా అక్కడ నిర్వహించిన హోమాది కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ 2015 టీడీపీ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యే గా కోరుమిల్లిలో శివాలయం పున:నిర్మాణం చెయ్యటం జరిగిందని, అదే కోరుమిల్లి గ్రామంలో ఇప్పుడు మరలా తన హయాంలోనే ఈ ఆలయాలకు శంఖుస్థాపన చేయటం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ ఆలయాల నిర్మాణంనకు ప్రభుత్వం రూ.3.26 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఆలయాలను రాతితో నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ సంధర్బంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గార్కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్కి, దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ మహా విష్ణు అవతారం అయినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి వార్ల దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆచంట సత్యనారాయణ, కొండిశెట్టి నాగేశ్వరరావు, కాకులపాటి సుబ్రహ్మణ్యం, సుంకర ధర్మరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### వెదురుపాకలో వైభవంగా

## కుంతీదేవి సంబరం

- **అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**

రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో శ్రీ కుంతీదేవి అమ్మవారి సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే వేగుళ్ళకు ఘన స్వాగతం పలికి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ కొద్దిసేపు గారడి మోగించి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై ఆ కుంతీదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు నిర్వహించడం వల్ల భక్తిభావం పెంపొందడంతో పాటు గ్రామానికి శుభం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి చంటిరెడ్డి, వడ్డాది పండు, సత్తి శ్రీనివాసరెడ్డి, టేకిమూడి శ్రీనివాస వరప్రసాద్, కొవ్వూరి నాగేశ్వరరెడ్డి, బత్తుల శ్రీనివాస్, బత్తుల ఏసు, వాసంశెట్టి సాయిబాబు, మాత సూర్యం, బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

